

సేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

13 ఫిబ్రవరి 2026 పేజీలు : 08




# అక్కంపేటలో.. షర్మిల గర్జన

## ఉపాధి హామీ హక్కుల కోసం పోరాటం తప్పదు

### పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా గురువారం సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పాలొ ్గన్నారు. డీసీసీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూలీలు, రైతులు, మహిళలు, పాల్గొని ఆమెకు ఘనస్వాగతం పలికారు. ముందుగా అక్కంపేటలో ఎన్నో ఏళ్ల కల అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య



విగ్రహా ఏర్పాటు వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా నారపురెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి ఆవిష్కరింపజేశారు. అనంతరం బహిరంగ సభలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల జీవనోపాధి రాజ్యాంగబద్ధమైన పని చేసే హక్కును బీజేపీ ప్రభుత్వం కాలరాసిందని వాపోయారు. అదేవిధంగా న్యాయమైన వేతనాలు పొందే హక్కుపై దాడి జరిగిందని, ఇది పంచాయతీ రాజ్‌పై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు పని కల్పించడం కూడా మోదీ, కేంద్రం నిర్ణయించడం కేవలం కాంట్రాక్టర్లు, మధ్యవర్తులకు మేలు చేయడానికి తప్ప, పేద ప్రజల కొరకు

-మిగతా 2లో

ఏపీ బ్రాండ్ నిలబెట్టేలా..

# కూటమి పాలన



- రాష్ట్రాన్ని అగ్రగామిగా చేసేందుకు సీఎం చంద్రబాబు పని చేస్తున్నారు
- మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రభుత్వమిది
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ఆయుధాలతో ముందుకు సాగుతున్నారు

**గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంపై గురువారం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆమె కూటమి ప్రభుత్వ పాలనపై మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో జరుగుతున్న లబ్ధిని

-మిగతా 2లో



# టౌన్ ప్లానింగ్‌లో.. సిబ్బంది కొరత

- పట్టించుకోని అధికారులు
- రూ.లక్షల ఆదాయాన్ని కోల్పోతున్న వైనం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ కార్యాలయం లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. నగర పాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ విభాగం ఎంతో కీలకమైంది. అయితే ఈ విభాగంలో ఉండవలసిన ముఖ్యమైన అధికారి అయిన సిటీప్లానర్ పోస్టు గత కొంతకాలం నుంచి భర్తీకి నోచుకోలేదు. నగరపాలక సంస్థలోని టౌన్‌ప్లానింగ్ విభాగంలో ముందే డిప్యూటీ సిటీప్లానర్ పోస్టు భర్తీకి నోచుకోకపోగా, ఇక్కడున్న సిటీ ప్లానర్‌ను ఎస్‌జిఎస్ డబ్ల్యు అడిషనల్ కమిషనర్‌గా నియమించడం జరిగింది. దీంతో ఎంతో సీనియర్ అనుభవం ఉన్న సిటీ ప్లానర్ ఉండాల్సి ఉండగా, అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు డిప్యూటీ సిటీ ప్లానర్, సిటీ ప్లానర్‌గా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం గమనార్హం. నగర పాలక సంస్థకు రాబడి తెచ్చే బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతో బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ ఆశించిన విధంగా బిపిఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రచారం లేదని పలువురు అంటున్నారు. దీంతో నగరపాలక సంస్థకు రావలసిన రాబడి చాల వరకు తగ్గుముఖం పట్టిందని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు అదనంగా సిటీ ప్లానరు, డిప్యూటీ సిటీ ప్లానర్ పోస్టు ఇవ్వడంతో ఆ అధికారి పని భారంతో చేయలేని పరిస్థితి ఏర్పడిందని కొందరు కార్యాలయ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ఒక పక్క నక్ష కార్యక్రమంతోపాటు, సమీక్షలు ఉండడంతో అధికారి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడిందని

-మిగతా 2లో

భూ సేకరణ పనులు

# వేగవంతం చేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

సోమశిల, కండలేరు జలాశయం సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ వారి చాంబర్లో సోమశిల, కండలేరు జలాశయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు పడమటినాయుడుపల్లి నుండి పొంగూరు వరకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద భూసేకరణ చేపట్టాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అటవీ శాఖ అనుమతులు అవసరమైన చోట ప్రతిపాదనలు సిద్ధం చేసి తగిన అనుమతులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, సోమశిల జలాశయ ఎస్ఈ వీఆర్.రెడ్డి, కండలేరు జలాశయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 31 హాస్టళ్ల నిర్మాణానికి రూ.75.39 కోట్లు

- ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై వివరాలు కోరిన ఎంపీ వేమిరెడ్డి
- సమాధానమిచ్చిన కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో 50 పడకల హాస్టల్ భవనాన్ని మంజూరు చేసిందా.. అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. హాస్టల్ నిర్మించాలని ప్రతిపాదించబడిన ప్రాంతం, ప్రయోజనం పొందను న్న విద్యార్థుల సంఖ్యను తెలియజేయాలన్నారు. హాస్టల్ నిర్మాణం కోసం మంజూరు అయిన నిధులలో ఎంత ఖర్చు చేశారు, పూర్తి చేయడానికి పట్టే సమయం వంటి వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను అక్టోబర్ 2, 2024న ప్రారంభించిందని, 5 సంవత్సరాలలో 30 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాం తాలలోని 549 జిల్లాలు, 2,911 బ్లాకులలో 63,843 గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, అంగన్‌వాడీ భవనాల్లో సౌకర్యాలను మెరుగుపరచడం, జీవనోపాధి అవకాశాలను అందించడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అభియాన్ మొత్తం బడ్జెట్ వ్యయం రూ.79,156 కోట్లు (కేంద్రవాటా: రూ.56,333 కోట్లు, రాష్ట్ర వాటా:రూ.22,823 కోట్లు) అని తెలిపారు. ప్రతి సంబంధిత మంత్రిత్వ శాఖకు అభియాన్ కింద బడ్జెట్, లక్ష్యాలను కేటాయించా రన్నారు. అభియాన్ కింద, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, కావలిలోని ఏపీటీడబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్‌లో ఎస్టీ విద్యార్థుల కోసం 60 పడకల హాస్టల్ భవనం మంజూరు చేసిందన్నారు. మార్గదర్శకా లకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుని హాస్టళ్ల కేటాయింపు, నిర్మాణాలను ఆమోదించ డం జరుగుతుందన్నారు. దీని ప్రకారం, నెల్లూరు జిల్లాలోని హాస్టల్‌తో సహ మొత్తం రూ. 75.39 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 31 హాస్టళ్లను కేంద్ర గిరిజన శాఖ ఆమోదించగా.. రూ.16.92 కోట్లు విడుదల చేసిందన్నారు. హాస్టళ్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని పేర్కొన్నారు.

## టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది కొరత

*(మొదటి పేజీ తరువాయి)*

పలువురు అంటున్నారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ పోస్టులు కూడా భర్తీకి నోచుకోకపోవడం విశేషం. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో కొంతమంది ప్లానింగ్ కార్యదర్శులను ఇన్చార్జి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా సిబ్బంది కొరత వల్ల ఒక టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉండగా.. ఆయనకు అదనంగా ఇన్చార్జి సిటీప్లానర్‌గా బాధ్యతలు అప్పగించారు. నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగం ఎంతో కీలకం కాగా, అలాంటి విభాగంలో అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడం గమనార్హం. నెల్లూరు లాంటి ఆదాయ వనరులు ఉన్న నగరపాలక సంస్థకు పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సిబ్బంది లేరంటే.. పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఎంతో కీలకమైన సిటీ ప్లానర్, డిప్యూటీ సిటీ ప్లానర్ పోస్టులు భర్తీ చేసి నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో రాబడి పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

## ఆర్చరీలో స్టేట్ 2 ర్యాంక్ సాధించిన విశ్వసాయి విద్యార్థి



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టోన్‌హౌస్పేట విశ్వసాయి కళాశాలలో చదువుతున్న జి.దీపక్ కృష్ణకు ఆల్ ఇండియా ఇన్విటేషన్ యూత్ ఇండోర్ ఫీల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2026 లో ఇండియన్ బో విభాగంలో సింగిల్ స్పాట్, 5 స్పాట్, మిక్స్‌డ్ స్పాట్‌లలో మొదటి స్థానం లభించిందని, ఓవరాల్‌గా రెండో స్థానం సాధించారని కళాశాల అధినేత డాక్టర్ ఎం.సత్యనారాయణ గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో దీపక్ కృష్ణను పుష్పగుచ్ఛంతో అభినందించి విశ్వసాయి కేవలం చదువులకే పరిమితం కాదని క్రీడలకు కూడా ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఈ విద్యార్థి క్రికెట్‌లో కూడా చక్కని ప్రతిభ చూపడంపట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు చైర్మన్ తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. చదువులతోపాటు ఆటలు అవసరమని అది మన ఒత్తిడిని తగ్గిస్తాయని తెలియజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ శివ సంకేత్ విద్యార్థిని అభినందించి.. ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కంపేటలో షర్మిల గర్జన



*(మొదటి పేజీ తరువాయి)*

కాదని.. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు పనిని అడిగే హక్కు కోల్పోతారని, ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మహిళలు స్వయం ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, కేంద్రం పెత్తనం కోసమే ఈ పథకానికి పేరు మార్చారని తెలిపారు. ఈ సందర్భంగా గతంలో కరువు పనులకు వెళుతున్న మహిళల స్థితిగతులను వారు పడుతున్న కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకొని ఈ ఉపాధి హామీ హక్కుల కోసం తన పోరాటం నిరంతరం ఉంటుందని తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పథకం వల్ల గతంలో నిరుద్యోగం, వలసలు తగ్గాయని, మహిళల ఆర్థిక స్థితిగతులు నేడు కుంటుపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. 20 సంవత్సరాల క్రితం రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకం తక్షణ కర్తవ్యంగా పునరుద్ధరించాలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంజీవని లాంటి రాజ్యాంగబద్ధమైన హక్కును పునరుద్ధరించి కనీస వేతనం 400 రూపాయలు వచ్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గణేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడత వెంకట్రావు యాదవ్, జిల్లా ఇంచార్జ్ ఎం.గోపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసరెడ్డి, డాక్టర్ యశోదర, రాష్ట్ర నాయకులు నాగరాజు, మార్టిన్, కమలాకర్, సర్వేపల్లి కోఆర్డినేటర్ హరి, తిరుపతి డిసిసి బాల గురవంబాబు, బాల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, లీగల్ సెల్ చైర్మన్ సుధీర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్ఫాన్, రూరల్ మల్లికార్జునరెడ్డి, అల్లావుద్దీన్, హుస్సేన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్ నిలబెట్టేలా.. కూటమి పాలన

*(మొదటి పేజీ తరువాయి)*

వివరించారు. గవర్నర్ 20 నెలల కూటమి పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని ప్రజల ముందుంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ నిలబడిందని, మళ్లీ అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. గత పాలనలో అయిన గాయాలకు మందు పెట్టి, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ఆయుధాలతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే పని చేపట్టిందన్నారు. ఎన్నో అడ్డంకులు, కుట్రలు ఎదురైనా, రాష్ట్ర బ్రాండ్‌ను మళ్లీ నిలబెట్టి, ప్రజల నమ్మకాన్ని తిరిగి గెలుచుకుంటూ స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా తలసరి ఆదాయం రూ.55 లక్షల పెంపునకు బాటలు వేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు 90శాతం అమలు చేసి స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందుకెళుతోందని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం వర్తింపజేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు నేరుగా జమ చేసి లక్షలాది మంది విద్యార్థులకు చదువుకు అండగా నిలిచిందన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళల జీవితాల్లో పెనుమార్పులు వచ్చాయన్నారు. గతంలో చాలా మంది మహిళలు రోజువారీ పనులకు వెళ్లేందుకు రోజూ బస్సు చార్జీల కోసం ఆలోచించేవారని, నెలకు వెయ్యి, 2 వేలు ఖర్చు అయ్యేదన్నారు. ఇప్పుడు ఫ్రీ బస్సుతో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు తొలిసారి గ్యాస్ కనెక్షన్లు పరిచయం చేసిన సీఎం.. ఇప్పుడు దీపం 2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 3.64 కోట్ల సిలిండర్లు పంపిణీ చేశారన్నారు. రైతన్న సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని కూటమి ప్రభుత్వం నిరూపిస్తోందని, రాష్ట్రంలో 46 లక్షల మంది



రైతులకు రెండు విడతల్లో రూ.6,310 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేసి ఆదుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దే పింఛన్లు అందిస్తూ టెన్షన్ లేకుండా చేశారని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ఒకవేళ 1వ తేదీ ఆదివారం లేదా సెలవు అయితే 31వ తేదీనే ప్రతి గడపకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తుండటం గర్వకారణమన్నారు. ప్రతినెల 63 లక్షల మందికి భరోసా ఇస్తూ ప్రతి ఇంటి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతగా దీన్ని నెరవేరుస్తున్నారని చెప్పారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. యువగళం పాదయాత్రలో యువ నాయకులు నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీ మేరకు... 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేసి, విద్యా వ్యవస్థకు బలమందించారన్నారు. 5,757 కానిస్టేబుళ్ల నియామకం చేశారన్నారు. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించి, 25 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు మార్గం తెరిచారని గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. గ్రామీణాభివృద్ధికి గతంలో ఎవరూ చేయని విధంగా పనిచేస్తున్నారని, రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభలు నిర్వహించి దాదాపు 3 వేల పనులను చేపట్టారన్నారు. ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా డ్రైనేజీ, రోడ్లు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు అవుతున్నాయంటే అది పవన్ కల్యాణ్ చొరవే నన్నారు. పల్లె పండుగ-1 ద్వారా గ్రామాల్లో 4 వేల కి.మీ. రోడ్ల నిర్మాణం చేస్తున్నారని, రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3వేల కోట్లతో నూతన రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన పవన్ కల్యాణ్.. 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ నిలబెట్టే దిశగా, ప్రజల ఆశలకు రూపం ఇచ్చే దిశగా, సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ పాలన అందిస్తూ, పెట్టుబడులతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షునికి ఘన స్వాగతం

- 22న బీసీ సింహ గర్జన తర్వాత రాష్ట్రంలో పెను మార్పులు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు భారీగా తరలి రావాలి
- బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 22వ తేదీ బీసీ సింహ గర్జన తర్వాత రాష్ట్రంలో పెను మార్పులు జరుగుతాయని బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 22తేదీ జరిగే సింహ గర్జన తర్వాత బీసీల యొక్క భవిష్యత్తు సింహ గర్జనకు ముందు ఆతర్వాత అన్నట్టుగా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు ఇకమీదట బీసీలకు ఒక గౌరవమైన ప్రత్యేకమైన స్థానాన్ని ఇస్తాయని, బిసి సింహ గర్జనలో ప్రధాన అజెండా అయినా బీసీ రక్షణ చట్టం, బీసీ కార్పొరేషన్లకు నిధులు, రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000ఎకరాల భూములు, స్థానిక సంస్థల్లో 44శాతం రిజర్వేషన్లు అన్ని సాధించుకుంటామని బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. బీసీవై పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 22వ తేదీ గుంటూరు హైవే నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణము నందు జరుగుతున్న బీసీ సింహగర్జన గురించి జిల్లాలో అన్ని గ్రామాలలో మండలాలలో నియోజకవర్గాలలో పట్టణాలలో నగరాలలో విస్తృతంగా సింహగర్జన గురించి ప్రచారం చేస్తూ అన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కుటుంబాలను, ప్రజా సంఘాలను మేధావి వర్గాన్ని ఆహ్వానిస్తున్నామని జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కి జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నక్క దినేష్, రాష్ట్ర యూత్ కో కన్వీనర్ ఉల్లిపాయల లీలా కృష్ణయాదవ్, జిల్లా యూత్ కో కన్వీనర్ కొణిదెల నాగేంద్ర, గుమ్మడి ఉదయ్ కిరణ్, సమాధుల మన్మోహన్, జూ.తేజ, రాజేష్, బిసి పార్టీ యువజన విభాగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్మికులతో ర్యాలీ




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక గేట్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ఆటో కార్మికులు,అంగన్వాడీలు, ఆశాలు, మిడ్ డే మీల్స్ కార్మికులతో బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక విధానాలను కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు.జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జిరాంజీ పేరు తీసుకొచ్చి కేంద్రం నుంచి 60శాతం భరిస్తే రాష్ట్రం మిగతాది భరించే విధంగా జీవో తీసుకొచ్చిందన్నారు. ఇది ఉపాధి హామీ పథకాన్ని నేరుగార్చే విధంగా ఉందన్నారు. ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల చేత వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు న్యాయం చేయకపోతే భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు పెంచలయ్య, సిపిఎం మండల కార్యదర్శి బోలా మనోహర్, అంగన్వాడిలు స్వర్ణలత, పుష్పవేణి ఆశా వర్కర్లు లక్ష్మి, లత, సీత హమాలీ వర్కర్స్ మనీ వెంకటేశ్వర్లు, తిరుపాలు, ఆటో కార్మికులు వెంకటేశ్వర్లు, నాగార్జున, అంకయ్య, ఏసుబాబులు పాల్గొన్నారు.

# కార్మికుల దేశవ్యాప్త సమ్మె విజయవంతం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఆటోరంగం అధ్యక్షులు సురేష్ తెలిపారు అందులో భాగంగా వింజమూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తెచ్చి కార్మికులపై భారం మోపిందనిఅన్నారు భవన నిర్మాణ కార్మికులకు లేకుండా పోతున్నాయని లేకుండా పోతుందని సిమెంటు స్టీలు ఇసుక ఇసుక అన్నిటిపై ధరలు పెరుగుతున్నాయి అన్నారు అలాగే విద్యుత్తు సవరణ చట్టాన్ని తీసుకొచ్చి అందరిపై కరెంటు చార్జీలు పెంచడానికి ప్రయత్నిస్తుందన్నారు విత్తన సవరణ చట్టం చేసిందని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును విబిజి రాంజీగా పేరు మార్చి బడ్జెట్లో కోతలు విధించిందన్నారు. ఎల్ఐసిలో 100శాతం ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతినివ్వడం దారుణం అన్నారు కనీస వేతనాలు అమలుకాకుండా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచడం లేదని నిత్యవసర సరుకులు ధరలు మండిపోతున్నాయి. అన్నారు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా కార్మికులను దోచి కార్పొరేటర్లకు పంచిపెడుతుందన్నారు. విశాఖ ఉక్కు తో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు కనీస వేతనం 30000 చెల్లించాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన పథకం వివో ఏఆర్‌పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు అసంఘటిత కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం కేంద్ర ప్రభుత్వం చేయాలన్నారు సిపిఎస్ రద్దు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ టైం స్కేల్, రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు రద్దుచేసి పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలన్నారు 200 రోజులు పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి తిరిగి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గుజ్జుల మల్లికార్జున కొండాపురం సిఐటియు మండల కన్వీనర్ పుష్పలత దుత్తలూరు సిఐటియు కన్వీనర్ సింహాద్రి కలిగిరి మండల కన్వీనర్ డి మేరీ వింజమూరు మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి అధ్యక్షులు తిరుమలయ్య గౌరవ అధ్యక్షులు జి.కామాక్షయ రైతు సంఘం నాయకులు బయన్న పి.వెంకటేశ్వర్లుతోపాటు ఆశా వర్కర్లు ట్రాన్స్కో సిబ్బంది భవన నిర్మాణ కార్మికులు తదితరులు ఉన్నారు.

# చుంచులూరులో శుభ దిన్ భోజన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో శుభ దిన్ భోజన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన తిరుపతిలోని బాలాజీ టింబర్స్ అధినేత కంచి రాము పుట్టినరోజు సందర్భంగా వారి కుమార్తె మన్విత, అల్లుడు రాగదీప్‌లు విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్య నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ జాగృతి 'సంత్ రవిదాస్'



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** సంత్ రవిదాస్ అంటే సమాజ జాగృతి అని సమానత్వం, మానవత్వం, కుల, నిర్మూలన కొరకు సమాజాన్ని జాగృతం చేసిన మహనీయుడు సంత్ రవిదాస్ అనే సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పెద్దూరులోని శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో ఆ వేదిక ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, మీరాబాయి వంటి ఎందరికో ప్రేరణ నిచ్చిన మహా వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. అంటరానితనం, వివక్ష కోసం నాలుగు శతాబ్దాల నాడే సమాజాన్ని మేల్కొల్పారన్నారు. భగవంతునికి నామస్మరణే కానీ ఆడంబరాలు ముఖ్యం కాదని తన గీతాల ద్వారా చాటి చెప్పి అందరిలో ఆధ్యాత్మికతను ప్రబోధించారన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్షులు టి నరసింహమూర్తి, కార్యదర్శి గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కార్మికులను బానిసలుగా చేసే కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్స్ కోడ్‌ను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, కార్మిక లతో కలిసి నినాదాలతో కూడిన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలన్నారు. ఉపాధి హామీ పథకం నూతన చట్టాన్ని రద్దు చేసి యథావిధిగా కొనసాగించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలన్నారు. భవన నిర్మాణ, ఆటో కార్మికులకు ఈఎస్ ఐ, బీమా సౌకర్యం కల్పించడంతో విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు వ ద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలన్నారు. జీవో నెంబర్ 30ని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వర్తింపు చేయాలన్నారు. అనంతరం బస్టాండ్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావు, ఫరుద్దీన్బాషా, మట్టె హరినారాయణ, నాయబ్ రసూల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సుజలస్రవంతిని పునరుద్దరించి.. ఫ్లోరిన్ పీడత ప్రాంతాలను కాపాడండి : ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలో ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల ప్రజలకు శుద్ధిజలాలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసెంబ్లీలో తన గొంతుక వినిపించారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఫ్లోరిన్ పీడిత ప్రాంతాలకు శుద్ధిజలం అందించేందుకు సుమారు రూ.20 కోట్లతో ఎన్టీఆర్ సుజలస్రవంతి పథకాన్ని ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా ఉదయగిరి-8, కావలి-2, ఆత్మకూరు-4 మండలాల్లో పథకం పనులు ప్రారంబించి మండలానికో ఒక వ థర్డెంట్ ఏర్పాటు చేసిందన్నారు. దానికి అనుబంధంగా గ్రామాలు, పట్టణాల్లో సుమారు 700ల వరకు రిమోట్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఆర్టీయూ) లను ఏర్పాటు చేసి అక్కడికి శుద్ధినీరు సరఫరా చేసి ప్రజలకు అందించాలి. అప్పట్లో 90శాతం వరకు పనులు పూర్తయ్యాయి. అనంతరం వచ్చిన వైసీపీ దానిని గాలికొదిలేయడంతో ప్రస్తుతం పథకం మూలకు చేరిందన్నారు. ఈ పథకం పూర్తికి చర్యలు చేపడితే 30వేల కుటుంబాలకు శుద్ధిజలం అందుతుందన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఈ పథకానికి రూ.8.50 కోట్లు కేటాంచాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఇప్పటికైనా నిధులు మంజూరు చేస్తే పదకాన్ని పూర్తి చేసి ప్రజలకు శుద్ధిజలం అందిస్తాం. అలాగే అప్పట్లో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు ప్రారంభించిన జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా సోమశిల జలాలను మెట్టప్రాంతమైన ఉదయగిరికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టి ఈ ప్రాంత సాగు, తాగునీటి కష్టాలను తీర్చాలనిఆయన కోరారు.

# 6, 43వ డివిజన్లలో ఘనంగా ప్రజాదర్బార్

- ప్రజల ముంగిటకే పాలన
- గత ప్రభుత్వ 'ఇళ్ల పట్టాల' మోసాన్ని సరిదిద్దుతాం
- నెల్లూరు ప్రజా దర్బార్‌లో హామీ
- అక్రమాలకు చెక్.. ఆన్‌లైన్ ట్రాకింగ్‌తో ప్రజా సమస్యలకు మోక్షం
- 6, 43వ డివిజన్లలోసమస్యల పరిష్కారమే లక్ష్యం
- మంత్రి నారాయణ ఆదేశాలతో ప్రజల చెంతకు తాళ్లపాక అనురాధ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగర ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి నారాయణ ఆదేశాల మేరకు గురువారం స్థానిక 43వ, 6వ డివిజన్లలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ పాస్ బుక్కుల మోసాన్ని ఎండగట్టారు. అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ఆన్‌లైన్ ద్వారా ట్రాక్ చేస్తూ అక్రమాలకు చెక్ పెడుతున్నామని, డ్రైనేజీ, దోమల నివారణ, రోడ్ల మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుకు జవాబుదారీతనం ఉండేలా అధికారులను సమన్వయం చేస్తూ, ప్రజలకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6 వ డివిజన్ ప్రెసిడెంట్ కొండా ప్రవీణ్ ,43 వ డివిజన్ టిడిపి ముఖ్య నేతలు హాజీ, జమీర్, అఫీజ్, రబ్బాని, ఉస్మాన్, జహీర్, అష్రాఫ్, రియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాల ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**కావలి, మేజర్‌న్యూస్ :** దేవాలయాల ప్రతిష్టను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని లడ్డు ప్రసాదములు కల్తీ చేపట్టిన వారిని కఠినంగా శిక్షించాలని భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. లడ్డులో కల్తీ జరగనే లేదని వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారంపై వారు మండిపడ్డారు. 2019 -2024 మధ్య రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న అప్పుడు పాలనలో కల్తీ అవినీతి అక్రమాలతో నిండిపోయిందని తిరుమల లడ్డు వ్యవహారం కల్తీ నెయ్యి సరఫరా మద్యం వ్యాపారాల్లో అవకతవకలు హవాలా లావాదేవీలు వంటి అంశాలపై విమర్శించారు. తిరుమలలో ఉపయోగించిన నెయ్యి విషయంలో అనుమానాలు ఉన్నాయని ఈ అంశంపై సిట్ దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి అందించారని తెలిపారు. ఆ నివేదికలో కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని వారు తెలిపారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అవకరిస్తుందని నివేదికలు మరియు దర్యాప్తు సంస్థల ఆధారంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీలో చర్చలకు రావాలని బయటవాస్తవాలు ప్రచారం చేయకుండా వాస్తవాలపై మాట్లాడాలని వారు తెలిపారు. తిరుమల లడ్డు వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చకు వచ్చిన నేపథ్యంలో నిజానిజాలు పూర్తిగా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులు, రైతులకు ద్రోహం చేసే నల్ల చట్టాలు రద్దు చేయాలి

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో పలు కార్మిక ఏకమై కార్మికు హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వ్యవసాయ రంగంకు ద్రోహం చేసే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు పిలుపులో భాగంగా గురువారం జిల్లా స్థానిక ఐఎఫ్‌టియు ఏఐకెఎంఎస్ కార్యాలయం నుంచి కార్మికులు రైతులు ఎర్ర జెండాలు చేత పట్టి పెద్ద ఎత్తున కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, వ్యవసాయరంగంకు ద్రోహం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులు సైదాపురం పుర వీధుల్లో ర్యాలీని నిర్వహించి సైదాపురం బస్ స్టాండ్‌లో రాస్తా రోకో చేసారు.అనంతరం జరిగిన కార్యక్రమం గురించి అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు డీపీ పోలయ్య మాట్లాడుతూ దేశంలో దొంగలు పద్దారని కార్మికుల రక్తాన్ని, కర్షకుల చెమట చుక్కల్ని, ఉద్యోగస్తుల పని గంటల్ని దోపిడీ చేస్తున్నారని అన్నారు అంతేకాకుండా ప్రైవేటు కాంట్రాక్టు క్యాజువల్ ఔట్సోర్సింగ్ డైలీ వర్కర్లు ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు ఇలా దేశంలో రాష్ట్రంలో అన్ని రంగాలలో పని చేస్తున్నటువంటి సంఘటిత అసంఘటిత కార్మిక




వర్గాన్ని నిరంతరం దోపిడీ చేస్తూ పెట్టుబడి దారులను కాంట్రాక్టర్లను బడా బడా కార్పొరేట్ వలసదారులకు దేశపాలకవర్గాలు కొమ్ముకాస్తూ వారికి అనుకూలమైన జీవోలను పథకాలను చట్టాలను ముందుకు తెస్తున్నారని విమర్శించారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా జరిగే ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె ద్వారా నిరసన తెలియజేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె.చెంగలరావు, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి.మమత, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.నవకోటి, ఎం.అనీల్, వెంకటరమణయ్య, ఎం.అన్నాజయ్య, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఎల్ఐసీ ఉద్యోగులు




**కావలి, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం కావలి భారతీయ జీవిత బీమా సంస్థలు పనిచేయుచున్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూరు శాతం విధులు బహిష్కరించి పాల్గొన్నారు. అనంతరం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయుచున్న నాలుగు లేబర్ చట్టాలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కార్యదర్శి బి.సాయినాథ్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను స్వచ్ఛందంగా ఖండిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ, కావలి అధ్యక్ష, కార్యదర్శులుతోపాటు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి చెరుకూరి మణికుమార్, ఎంఈవో-1 వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం వారు మండలంలోని గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత, గురుకుల పాఠశాలలో అమలవుతున్న వంద రోజుల ప్రత్యేక తరగతులను సం దర్శించి ప్రీపబ్లిక్ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం చదువుకు కేటాయించేలా చూడాలన్నారు. ముందుగా వారిలో పరీక్షల భయాన్ని తొలగించాలన్నారు. జాగ్రత్తగా పరీక్షలకు సన్నద్ధమై మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ప్రిన్సిపాల్ గఫూర్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తన 23 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో ఒడు దుడుకులు ఎదుర్కొని పార్టీ కోసం అహర్నిశలు పనిచేయడంతో నేడు ఓబీసీ మోర్చా రాష్ట్ర పదాధికారిగా (తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్) అధిష్ఠానం తనను నియమించడం జరిగిందని గంజం పెంచల ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో పలువురు పార్టీ నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకుడిగా తన ప్రస్థానం ప్రారంభించిన ప్రసాద్ బిజెపిలో ఇసుక పాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసి మండలంలోని 15 పంచాయతీలలో పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా ఒకే జెండా, ఒకే ఎజెండాలా పనిచేసిన ప్రసాద్‌ను ఈ పదవి వరించిందన్నారు. అనంతరం పెంచల ప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అధిష్ఠాన వర్గం తనకు ఇచ్చిన ఈ పదవికి తన సాయ శక్తులా కృషిచేసి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు తనకు ఈ పదవి వచ్చేం దుకు సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గండి రఘు రామయ్య, మాటేటి రత్న ప్రసాద్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి : ఆర్డీఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజా విజ్ఞప్తులలో వచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని ఆర్డీవో పావని పేర్కొన్నారు.గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉదయగిరి, సీతారామపురం మండలాల తహసీల్దార్లు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచిం చారు. ప్రధానంగా భక్తులు రద్దీగా ఉండే సీతారామపురం మండలం ఘుటిక సిద్దేశ్వరం, ఉదయగిరి మండలంలోని కుర్రపల్లి, గండిపాళెం లింగాల దొన, ఉదయ గిరి శివాలయాల వద్ద పోలీసుల సహకారంతో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసేలా నిర్వాహకులకు సూచించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం హౌసింగ్ ఫర్ ఆల్, రీ సర్వే, ప్రజావిజ్ఞప్తుల దినం కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్షించారు. ప్రజలు అందజేసిన అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలన్నారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యా లను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు షాజియా, ఫజిహా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి ఆర్టీసీ పరిధిలోని పలు శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ రమేష్ కు మార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఘుటికసిద్దేశ్వరం, భైరవకోన, కోయిలంపాడు, పోరుమామిళ్లకు 20 ప్రత్యేక బస్సులు నడపుతున్నామ న్నారు. అలాగే శ్రీశైలం నడిపేందుకు కర్నూల్-1 డిపోకు మరో 10 బస్సులు పంపుతున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అదనపు సర్వీసులు ఏర్పాటు చేస్తామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ముస్తాబవుతున్న శివాలయాలు





**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం ఉత్సవాలకు మండల పరిధిలోని సిద్దేశ్వరం శివాలయం, ఎర్రపల్లి గడ్డ శివాలయం, రామయ్యస్వామి ఆశ్రమం, సీతారామపురం శివాలయం, మండల సమీపంలోని భైరవకోన శివాలయాలు, నూతన విద్యుత్ వెలుగులు రంగులతో కొత్త శోభను అలంకరించుకుంటున్నాయి. జిల్లా నలుమూలల నుంచి ప్రకాశం, కడప, ఇతర జిల్లాల నుంచి భారీగా భక్తులు వస్తూ ఉంటారు. ప్రతి ఏటా సుమారు రెండు లక్షల మంది ఈ ఉత్సవాలకు హాజరై స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. సిద్దేశ్వర ఆలయంలోని పుట్టు శివలింగం, నాగ కవచ పుష్పాలు, నంది ప్రవాహంలోంచి నీరు రావడం, నక్క వాహనంపై ఉండే అమ్మవారి ని ప్రజలు దర్శించుకుంటూ తమ మొక్కులను తీర్చుకుంటారు. భైరవకోనలోని నీటి జలపాతం, త్రిముఖ దుర్గామాత అవతారం, 1001 యొక్క శివలింగాల ప్రతిమలు, భక్తులను ఆకట్టుకుంటాయి. ఈ సంవత్సరం నిరుడెన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించేలా ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతీయ రహదారులు సైతం పూర్తవడంతో ఈ ఆలయాలకు పోయే మార్గాలు చాలా సౌకరివంతంగా ఉన్నాయి. వాహన పార్కింగ్ ప్రదేశాలను సైతం సిద్ధం చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ తీసుకొని సిద్దేశ్వరం ఆలయానికి పోయే మార్గాలను జెసిబిలు బుల్డోజర్లతో చదును చేసి రహదారులను నిర్మించారు. పొలంగారి పల్లి సమీపంలో అన్నదాన కేంద్రాలు సైతం ఏర్పాటు చేశారు. భక్తులకు సీతారామపురం జాతీయ రహదారి వెంబడి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు, మంచినీటి కార్యక్రమాలు, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి వాటర్ ప్యాకెట్లు, పంపిణీ కార్యక్రమాలను పలువురు భక్తులు ఏర్పాటు చేయడం జరిగింది. శివరాత్రి నాడు ఆ మహా శివుని నమస్కరించుకొని కోరిన ప్రతి కోరిక నెరవేరుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. సిద్దేశ్వరంలోని నాగలింగ పుష్పాన్ని ఒక్కసారి దర్శిస్తే ఆ పుష్పం మహాశివుని ముందు ఉంచితే చేసిన పాపాలు పోతాయి పుణ్యాలు సిద్ధిస్తాయని ప్రతి ఒక్కరికి నమ్మకం.





# ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన కార్పొరేటర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 27, 28 , 29వ డివిజన్‌లలో 37 లక్షల 10వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను స్థానిక కార్పొరేటర్లు భీమినేని మురహరి, చెక్క అహల్య లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడు తూ.. ప్రజా బాటలో భాగంగా ఈ ప్రాంతాలకు వచ్చినప్పుడు, స్థానిక ప్రజ లు లో–వోల్టేజ్ సమస్యను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే అధికారులతో మాట్లాడి నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలో లో–వోల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాలలో సమస్య పరిష్కారం దిశగా 11 డివిజన్‌లలో 1 కోటీ 40 లక్షల రూపాయలతో 100 కేవీఏ, 300 కేవీఏ 15 నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయనిటీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నామని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధి జరుగుతోందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొండి బకాయి దారులపై చర్యలు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించ వలసిన పన్నులను మొండిబకాయి దారులు వడ్డీ మాఫీ అవకాశం కోసం ఎదురు చూడకుండా బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, ప్రభుత్వం వడ్డీ మాఫీ నిర్ణయం తీసుకున్న పక్షంలో రాబోయే వార్షిక సంవత్సరంలో ఆ మొత్తాన్ని సర్దుబాటు చేస్తామని కమిషనర్ వైఓ నందన్ స్పష్టం చేశారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో డిప్యూటీ కమిషనర్ చెన్నుడుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కమిషనర్ గురువారం మాట్లాడారు. ఆస్తి పన్ను, కుళాయి పన్ను, ఖాళీ స్థలం పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులను మార్చి నెల 31వ తేదీ లోపల పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. మొండిబకాయిదారులపై నేషనల్ లోక్ అదాలత్ ద్వారా చర్యలు, కోర్టు కేసులు, రెవెన్యూ రికవరీ యాక్ట్ వంటివి ప్రయోగించి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికలను రూపొందించి అమలు చేయనున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. వడ్డీ మాఫీ అంశం పూర్తిగా ప్రభుత్వ నిర్ణయం కాబట్టి అప్పటి వరకు బకాయి దారులు ఎదురు చూడకుండా సకాలంలో పన్నులు చెల్లించాలని కమిషనర్ సూచించారు.

# హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తాము పోరాడి సాధించుకున్న హక్కులను తమకే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కార్మికులు బుచ్చిరెడ్డిపాలెంలో నిరసనగళం వినిపించారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడు తూ.. పలు రంగాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. స్కీం వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పాలిట శాపంగా ఉన్న నాలుగు కోడ్స్‌ను రద్దు చేసేంతవరకు తమ పోరాటాలు కొనసాగుతాయన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి కార్మికుడికి ఇంటి స్థలం మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దాసరి రాజయ్య, చల్ల గొలుసు మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున పుత్తేటి, పోతంశెట్టి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంబి రమణయ్య, సిఐటియు నాయకులు ఎల్వి శేషమ్మ, అన్నపూర్ణమ్మ, పద్మ, రమణమ్మ, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు కాలవలనిర్మాణ పనులు పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 23వ డివిజన్ పడారుపల్లి, మాస్టర్స్ కాలనీ, సప్తగిరి కాలనీ ప్రాంతాలలో నూతనంగా వేసిన సిసి రోడ్లు, డ్రైన్ కాలువల నిర్మాణ పనుల నాణ్యతను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. డ్రైను కాలువల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా నిర్మాణ పనుల్లో జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులు కాపాడాలి

- లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలి
- 29చట్టాలు పునరుద్ధరించాలి
- ఆత్మకూరులో భారీర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికుల హక్కులను కాపాడాలని, కార్మికులకు నష్టంకల్గించే విధంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు, అనుబంధ సంఘాల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివిద కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వమించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఆత్మకూరులో సిఐటియు ఆధ్వర్యంలో పలు అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొనగా భారీ ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు చేతబూని నినాదాలతో హెూరెత్తిస్తూ స్తానిక సిపిఎం కార్యాలయం నుండి మేదరవీధి, చావడిసెంటర్, సత్రంసెంటర్, మెయిన్‌బజార్, వైశ్యాబజార్, మున్సిపల్ బస్టాండు, జెఆర్‌పేట, బిఎస్ఆర్‌సెంటర్, ఎల్‌ఆర్‌పల్లిల మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వమించారు. అక్కడ నిరసన వ్యక్తం చేసిన అనంతరం కార్యాలయంలో ఒక వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, కొండ మూరు హజరత్తయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, ఏ.మహేష్ తదితరులు ప్రసంగించారు. కేంద్రప్రభుత్వం కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ లేబర్‌కోడ్‌లు అమలైతే కార్మికులకు నష్టభరితంగా ఉంటాయని, హక్కులు కాలరాయబడతాయని, ఉద్యోగులు, కార్మికులు ప్రవేటు యాజమాన్యాల చేతిలోకి వెళతారని వారు పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాలరాయడంలో కూటమి ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి మద్దతుగా నిలవడం అన్యాయమని, ఖండస్తున్నామని వారు పేర్కొన్నారు. లేబర్‌కోడ్‌ను రద్దుచేయాలని, పాతచట్టాలను పునరుద్ధరించాలని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపక్షాన నిలబడి ఉద్యోగభద్రత కల్పించడంతోపాటు ఎనిమిది గంటలపని విధానాన్ని కఠినంగా అమలుచేయాలని, రాత్రివేళల్లో మహిళాకార్మికులకు పనులు కల్పించడాన్ని నిలిపవేసి వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘ నాయకుడు గంటా లక్ష్మిపతి, సిపిఎం నాయకులు షేక్ సంధాని, ఎం.నాగేంద్ర, విద్యుత్ ఉద్యోగులసంఘ నాయకుడు పెంచలరావు, ఎల్ఐసి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు టి.రమేష్, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టుకమిటీ అధ్యక్ష,కార్యదర్శులు కె.రమణమ్మ, పి.రాధ, సెక్టారులీడర్లు, ఆర్టీసీ ఉద్యోగుల సంఘ నాయకుడు నరశింహులు, ఆశాకార్యకర్తల సంఘ నాయకురాలు రమణమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, సిఐటియు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈసమ్మెకు మద్ధతుగా ఆత్మకూరు తాలూకా ఎన్జీవోసంఘ అధ్యక్షురాలు శైలజ, నాయకులు నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికుల సంఘ నాయకులు బి.హజరత్తయ్య, నాయకులు, కార్మికులు ర్యాలీగా వచ్చి మెగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే లడ్డు రాజకీయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే తిరుమల లడ్డు కల్తీ జరిగిందంటూ కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు తెర లేపిందని జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డిలు తెలిపారు. గురువారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో వైసీపీ మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోవడంతో ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ప్రశ్నిస్తున్న వైఎస్‌ఆర్సిపిని ఇబ్బందులకు గురిచేయాలన్న ఉద్దేశంతో తిరుమల లడ్డు కల్తీ జరిగిందంటూ గ్లోబల్ ప్రచారంకు శ్రీకారం చుట్టారన్నారు లడ్డు తయారీలో జంతువుల కొవ్వు కలిపారని కూటమి ప్రభుత్వం ఆరోపించడం ఆ దేవదేవునికి భక్తులకు మనోవేదన కలిగించడమే అన్నారు లడ్డులో జంతువుల కొవ్వు లేదని సిట్ ల్యాబ్ రిపోర్టు నివేదిక తెలియజేసినప్పటికీ మిగిలిన పదార్థాలలో కొవ్వు కలిశాయని చెప్పడం దారుణం అన్నారు. చంద్రబాబు నాయుడులో అధికారంలోకి వచ్చిన తర్వాత నేయ్యి ట్యాంకర్ల నుండి తీసుకున్న శాంపిల్స్ నుండి చేసిన పరీక్షలు ఫలితాలే ఎలాంటి కొవ్వు కలవలేదు అన్న వాస్తవం తెలుసుకోవాలన్నారు. గత ఏడాది జులై నెలలో వచ్చిన నెయ్యి ట్యాంకర్లను టిటిడి ల్యాబ్లో పరీక్షలు నిర్వహించి నాణ్యత లేదని నిర్దేశించిన ప్రమాణాలు లేవని వాటిని టిటిడి గోడౌన్ నుండి తిప్పి పంపిన విషయం అందరికీ తెలిసినప్పటికీ తిప్పి పంపిన ట్యాంకర్లు తిరిగి టీటీడీకి దొడ్డి దారిన పంపిన విషయం ఈ కూటమి నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. దేవదేవునికి దేశం మొత్తం భక్తులు ఉన్నారని ఆ విషయాన్ని మరిచి శ్రీవారి ప్రసాదంలో జంతు కొవ్వు గొడ్డుమాంసం ఫిష్ ఆయిల్ కలిసిందని దిగజారిన మాటలు మాట్లాడడం శ్రీవారి భక్తులను అవమానించడమేనన్నారు ఒకవైపు దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఎన్‌డిబి ఎన్‌డిఆర్ఐ ల్యాబ్ రిపోర్టులో ఎలాంటి కొవ్వు కలవలేదని చెప్తున్నప్పటికీ ఒక పథకం ప్రకారం ఈ కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తుందన్నారు. ఓటమి ప్రభుత్వం చేసిన ఆరోపణల్లో నిజానిజాలు తీర్చాలంటూ ఆనాటి మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి విచారణ జరపాలని కోరగా అప్పట్లో సుప్రీంకోర్టు ఇదే అంశంపై చంద్రబాబు తీరును తీవ్రంగా తప్పు పట్టిందన్నారు నిర్ధారణ లేని రిపోర్టు ఆధారంగా ఎలా మాట్లాడుతారని కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడేటప్పుడు ఒకటి రెండుసార్లు నిర్ధారించు కోవాలని సుప్రీంకోర్టు తెలిపిందన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గ్లోబల్ ప్రచారాన్ని మాని ప్రభుత్వ పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మద్దూరు లక్ష్మీప్రసాద్ రెడ్డి గణపం రమేష్ రెడ్డి మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి దేగవంశీ మద్ది రెడ్డి వీరారెడ్డి కర్నాటి రామిరెడ్డి బండి కృష్ణారెడ్డిఎం కొండారెడ్డి అంకినపల్లె నరసింహారెడ్డి ఎల్లాల రమేష్ రెడ్డి సాంబ మస్తాన్ గురు ప్రసాద్ డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు రత్నం రాజు భోజనపు గోపి తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో తాగునీటిబోరు ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలం నువ్వురుపాడు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో తాగునీటి అవసరాలకోసం ఒక బోరును వేయించి ప్రారంభించామని కాలనీకి చెందిన టిడిపి నాయకులు పేర్కొన్నారు. తాగునీటి ఇబ్బందిగురించి మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన మండలపరిషత్ నిధులు మంజూరు చేయడంతో బోరు వేయించి పంఫ్‌కూడా బిగించి కాలనీకి చెందిన టిడిపి నాయకులు, అధికారులు ప్రారంభించామన్నారు. బోరు ఏర్పాటుకు నిధులు సమకూర్చిన మండలాధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి చెరుకూరి మణికుమార్, ఎంఈవో-1 వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం వారు మండలంలోని గండిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత, గురుకుల పాఠశాలలో అమలవుతున్న వంద రోజుల ప్రత్యేక తరగతులను సం దర్శించి ప్రీపబ్లిక్ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం చదువుకు కేటాయించేలా చూడాలన్నారు. ముందుగా వారిలో పరీక్షల భయాన్ని తొలగించాలన్నారు. జాగ్రత్తగా పరీక్షలకు సన్నద్ధమై మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ప్రిన్సిపాల్ గఫూర్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ చట్టాన్ని రద్దు చేయాల్సిందే అని కార్మిక సంఘాలు హెచ్చరించినాయి. గురువారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినాయి. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమ్మె విజయవంతంగా ముగిసింది. మండలంలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులు సమ్మె పాటించారు. ముత్తుకూరు మండల కేంద్రంలో మానవహారం నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం అంకయ్య, నక్క రాదయ్య, అంగన్వాడి కేంద్రాల యూనియన్ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ ఉద్యోగాల గురించి అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం నేలటూరి గ్రామానికి చెందిన భూములు కోల్పోయిన నిర్వాసితులు బిజెపి ఎమ్మెల్సీ సోమవీర్రాజును కలిశారు. ఆయనకు వినతి పత్రం అందించి ఎస్డిఎస్డి పిఎస్ ప్లాంట్‌లో భూములు, ఇల్లు కోల్పోయిన నిర్వాసితులుకు పర్మినెంట్గా ఉద్యోగాలు ఇప్పించమని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయండి అంటూ విన్నవించుకున్నామని తెలిపారు. చీకటి జీవోలను సృష్టించి కడప పరిసర ప్రాంతాల్లోని ఉద్యోగులకు ఈ ప్లాంట్ లో ఉద్యోగం ఇప్పిస్తున్నారని ఇక్కడ వాళ్లను కనీసం కన్నెత్తి చూడడం లేదు అని నేలటూరు పాలెం కు చెందిన నిరుద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ అసెంబ్లీలో కొషన్ అవర్లో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపారెడ్డి వంశీధర్ రెడ్డి సిహెచ్ సుధాకర్ నడవడి అశోక్ శరత్ బాబు సిహెచ్ నాగరాజు సిహెచ్ సురేష్ ఎం.భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ రక్షణ కోసం
## ‘అంగప్రదక్షిణ, పొర్లు దండాలు’

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సూచనల మేరకు, సనాతన ధర్మానికి ప్రతీకగా భావించే పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదం కల్తీకి నిరసనగా, ఈ నెల 14వ తేదీ శనివారం నెల్లూరులో ‘అంగప్రదక్షిణ, పొర్లు దండాలు’ పేరుతో భారీ స్థాయిలో శాంతియుత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న పవిత్ర లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన అపచారం అత్యంత ఖండనీయమని వారు పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని, భక్తుల భావోద్వేగాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకే భక్తి మార్గంలో శాంతియుతంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొనను న్నట్లు తెలిపారు సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తి తో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ తరపున ఆహ్వానిస్తున్నామన్నారు.

## దాడి జరిగిన మూడు గంటల్లోనే ముద్దాయి అరెస్ట్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్ న్యూస్ :** బాలాయపల్లిలో టీచరుగా పనిచేస్తున్న మహిళ గురువారం గూడూరు టౌన్‌లో ఆటో ఎక్కి వెళ్తుండగా గూడూరు రూరల్ పరిధిలోని చీమర్తి దగ్గర సదరు ఆటో డ్రైవర్ మహిళపై కత్తితో దాడి చేసి మెడలోని బంగారు సరుడును లాక్కొని వెళ్లిన ఆటో డ్రైవర్ అప్పటికి ధైర్యంగా ముద్దాయి వెంకటరమణపై ఎదురు దాడి చేసి ముద్దాయిని గాయపరిచిన మహిళ. అధిక గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు కిమ్స్‌లో చికిత్స చేస్తున్నారు. బాధ్యత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంటల వ్యవధిలో ముద్దాయిని, ఆటోను స్వాధీనం చేసుకున్న గూడూరు పోలీసులు. అదేవిధంగా ఘటన గురించి ఎస్పీ సూచనల మేరకు కిమ్స్ ఆసుపత్రికి అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య చేరుకొని దాడిలో గాయపడిన మహిళను పరామర్శించి మీడియాకు పై విషయాలు తెలియజేశారు.

# అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి : సీపీఎం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా సిపిఎం సిఐటియు నెల్లూరు రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్లో వాహనాలను ఆపి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు మండల కార్యదర్శి పి.జనార్ధన్‌లు మాట్లాడుతూ.. కార్మికులు పనిగంటల తగ్గింపు కోసం తమ ప్రాణాలకు తెగించి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకు రావడంతో 12 గంటల నుంచి 13 గంటలు పనిచేయాల్సి వస్తుందని దీనిని మన రాష్ట్ర ప్రభుత్వమే అసెంబ్లీలో తీర్మానం చేసి ముందుగా అమలు చేయాలని చెప్పడం దుర్మార్గమని అన్నారు. అసంఘటితరంగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు పని హక్కు లేకుండా తెచ్చిన విబి గ్రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని 2005 ఉపాధి హామీ



చట్టాన్ని కొనసాగించాలని, రైతుల జీవనోపాదిపై తీవ్ర ప్రభావం చూపబోయే అమెరికాతో మనదేశం చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, పాదర్తి మస్తానయ్య, ముత్యాల నాగయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, గుంటి నాగరాజు, గుడి రవీంద్ర, శ్రీపతి వెంకయ్య వి.వెంకటరమణయ్య, మరి మేసి. కామాక్షయ్య, దేవరపాలెం ఐఎంఎల్ డిపో నాయకులు ఏటూరు సాంబయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం కోటేశ్వరరావు, గాజుల శివకుమార్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో యువకుడి మృతదేహం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముత్యాలగుంట గ్రామానికి చెందిన బనాల హరివర్ధన్ (22) మృతదేహం గ్రామ చెరువులో లభ్యమైంది. ఫిబ్రవరి 9న ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. ఫిబ్రవరి 12న చెరువులో మృతదేహం కనిపించగా బయటకు తీసి గుర్తించారు. అనుకోకుండా చెరువులో పడి మృతిచెందినట్లు అనుమానం. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు సుందరేశ్వరుని శివరాత్రి ఉత్సవ అంకురార్పణ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి వారికి శుక్రవారం నుండి 17వ తేదీ మంగళవారం వరకు మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమాలు త్రయాహ్నిక దీక్షతో అత్యంత వైభవంగా జరుగును. ఈరోజు సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, చిత్రాన్న నివేదన కార్యక్రమం జరుగుతాయి. రేపు ధ్వజారోహణ, కొడి ముద్దల నివేదన, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, మహానివేదన మంత్ర పుష్ప నీరాజనముల కార్యక్రమాలు జరుగునని ఆలయ చైర్మన్, సభ్యులు, సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## సచివాలయాలు, పాఠశాలను తనిఖీ : డీఎల్‌డీఓ

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తోటల చెరువుపల్లి, పెద్దిరెడ్డిపల్లి, కాంచెరువు, సచివాలయాలను, కావలి డీఎల్‌డీఓ విజయ్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి సర్వేలో తోటల చెరువుపల్లి సచివాలయం సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయం సిబ్బంది త్వరగా సర్వేలను పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాలని అలా చేయకుండా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండల కేంద్రమైన వరికుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఆయన పరిశీలించారు. రానున్న పదవ తరగతి పరీక్షలు దృశ్య విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రమేష్ రెడ్డి, ఎంఈఓ గుత్తి కొండయ్య, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని గురువారం సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మరియు డాక్టర్ అర్షద్ వారి ఆధ్వర్యంలో సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలని, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని, సమాజంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఇతర ఆరోగ్య కార్యక్రమాల గురించి ప్రజలలో అవగాహన కల్పించి, ప్రజలను చైతన్య పరచాలని, ఈనెల 17వ తేదీన నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి అశోక్, హెల్త్ సూపర్వైజర్ రసూల్ బి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రుణాల చెక్కుల పంపిణీ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని చౌటపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు రైతులకు రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రైతులు సకాలంలో రుణాలు పొందడం ద్వారా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని ఆయన తెలిపారు. రైతుల అభ్యున్నతికి సొసైటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మహిళలు అక్రమ రవాణాతోపాటు బాల్య వివాహాలు చట్టదీత్య నేరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి అన్నారు. గురువారం ముత్తుకూరు మండల కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని ఈ సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడారు. రాజ్యాంగంలో బాల్య వివాహాలు చాలా నేరమన్నారు. చిన్న వయసు పెళ్లిళ్లు జీవితాలకు చాలా ప్రమాదమన్నారు. గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డు ఇచ్చే బాధ్యతను సంబంధిత ప్రభుత్వ శాఖ చేపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు తిన్నెలపూడి సిద్దు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లి, వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గురువారం విద్యార్థులకు అప్తాలమిక్ సాహితి ఇటీవల కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా అద్దాల పంపిణీ చేశారు. అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రాథమిక దశలోనే కంటి లోపాలను గు ర్తించి అవసరమైన వారికి కంటి అద్దాలు, చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడవ రోజు డిపో ఎదుట కొనసాగిన నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కండక్టర్ జగదీష్ బాబు అక్రమ సస్పెన్షన్ను వ్యతిరేకిస్తూ మూడోరోజైన గురువారం సైతం ఎన్ఎంయూఏ ఉద్యోగులు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా(నాయకులు మాట్లాడుతూ డీఎం ఏకపక్షంగా కండక్టర్ను సస్పెన్షన్ చేయడం దారుణమన్నారు. సస్పెన్షన్ రద్దు చేసేంతవరకు ఆందోళన కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎంయఏ నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్, నాగరాజు, మునీర్, రమణారెడ్డి, జయంత్‌కుమార్, రమణయ్య, సుజాత, మాధవి, నాగమణిలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంఈవో-2 శ్రీనివాసులు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కోసం ఎద ర్కొంటున్న ఇబ్బందులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం, టీడీపీ నాయకులు తుమ్మల కిరణ్ బాబులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మరమ్మత్తులకు గురైన బోరును మరమ్మత్తులు చేస్తామన్నారు. అలాగే పాఠశాలకు మంజూరైన రూ.1.30 లక్షల జడ్పీ నిధులతో నూతన బోరు ఏర్పాటు చేసి శుద్ధిజల యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుంటుపల్లి శ్రీనివాసులు, ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు ఏపీఎన్జీఓ యూనిట్ మద్దతు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఆత్మకూరు తాలూకా ఏపీ ఎన్జీవో యూనిట్ మద్దతు తెలిపారు. అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమైక్య (ఏఐఎస్‌జి ఈఎఫ్) పిలుపుమేరకు ఏపీ ఎన్జీవో ఆత్మకూరు తాలూకా యూనిట్ సమ్మెకు సంఘీభావంగా మధ్యాహ్నం భోజన విరామం సమయంలో సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ మేరకు నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, వేతన సవరణ చేపట్టాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, సిపిఎస్ ఉద్యోగులకు మెమో 57 అమలు చేయాలని డిమాండ్‌తో సమ్మెలో భాగంగా మద్దతు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు తాలూకా ఏపీ ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు బి.శైలజ కార్యదర్శి ఆర్ వెంకటసుబ్బయ్య ట్రెజరర్ సుప్రియ భాస్కర్ రెడ్డి ఆత్మకూరు తాలూకా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గట్టుపల్లిలో ప్రభుత్వ భూమి దళితులకే దక్కాలి

● రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం గట్టుపల్లి గ్రామంలో దళితులకు ఇచ్చిన ప్రతి అంగుళం భూమి దళితులకే దక్కాలని, ప్రభుత్వం, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ దిశగా చర్యలు తీసుకోవాలని దళిత రైట్స్, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లి బిల్లి అశోక్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం గట్టుపల్లి గ్రామంలోని దళితులకు ఇచ్చిన భూములలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 145 మందికి పట్టాలు ఇచ్చి ఎప్పటికీ హద్దులు చూపలేదని, కొందరు అగ్రవర్ణాల వారు ఆక్రమించి సాగు చేసుకుంటుంటే, వారికి ప్రభుత్వం అండదండలుగా ఉందన్నారు. ఇటీవల ఆర్డిఓ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో దళితులను మాట్లాడనీయకుండా ఆక్రమించిన వారిని మాట్లాడ నీయడం సిగ్గుచేటు అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్త సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.(కార్యక్రమంలో దళిత నాయకులు దాసరి రవికుమార్ గ్రామ నాయకులు ముసలి వెంకటరమణయ్య, కాకాని జనార్ధన్, వట్టికాల మాల్యాద్రి, మొద్దు మల్లికార్జున, దానం భద్రయ్య, దాసరి అభిషేక్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## గుడిగుంటలో నామమాత్రంగా ఆడిట్ ఉపాధి గ్రామసభ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం గుడిగుంట గ్రామంలోని గురువారం ఉపాధి ఆడిట్ గ్రామసభ నామాత్రంగా జరిగింది. ఈ గ్రామసభ గ్రామ సర్పంచ్ మునగపాటి నరసింహ రాజు అధ్యక్షతన జరిగినది. ఈ గ్రామసభకు 14 మంది మాత్రమే గ్రామ సభకు హాజరయ్యారు. గుడిగుంట, ఎగువపల్లి, చాపరాలపల్లి, గ్రామాలలో ఉపాధి ఆడిట్ తనిఖీలు జరిగాయి. ఈ మూడు గ్రామాలలో 14మంది ఉపాధి కూలీలు ఉన్నారా ఆశ్చర్యంగా ఉన్నది. ఈ మూడు గ్రామాలలో 500మంది పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. గ్రామసభకి ఉపాధి కూలీలు 14మంది వచ్చారంటే గ్రామసభ ఎలా జరిగిందో అధికారులకు తెలు స్తున్నది. ఈ మూడు గ్రామాలలో తొలినుంచి ఆడిట్ ఉపాధి తనిఖీలు తూతూ మంత్రంగా జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. కొలతలు వేయ టానికి కూడా టెక్నికల్ అసిస్టెంట్ లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. టెక్నికల్ అసిస్టెంట్ లేకుండానే కొలతలు వేయవచ్చని మండల అధికారులు చెప్పడం పట్ల డిఆర్పీలతో కుమ్మక్కైనట్టు తెలుస్తున్నట్లు ఆరోపణలు. 8 గ్రామాలలో ఉపాధి హామీ ఆడిట్ తనిఖీలు నామాత్రంగానే జరుగుతాయని అర్థమవుతున్నది. ఆడిట్ గ్రామ తనిఖీలు తర్వాత గ్రామ సభలో కూడా ఉపాధి హామీ కూలీలు లేకుండానే నిర్వహించేందుకు మండల అధికారులు ఏర్పాటు చేసుకున్నట్లువిశ్వసనీయ సమాచారం.

## సాగరంలో శివరాత్రి ఏర్పాట్లపై తహసిల్దార్ సమీక్ష



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఈనెల 15వ తేదీన జరిగే మహాశివరాత్రి వేడుకలపై గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో మండల అధికారులతో తాసిల్దార్ బి.జయవర్ధన్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడు కలు సోమశిల, చిలకలమర్రి గ్రామాలలో జరుగునున్నట్లు అన్నారు. ఈనెల 15వ తేదీన మహాశివరాత్రికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమశిల,చిలకలమర్రి గ్రామాలలో పాల్గొనున్నారు. మంత్రి పర్యటన, మహాశివరాత్రి దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఏర్పాట్లు చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, డిప్యూటీ తాసిల్దార్ నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అనూహ్యమైన అభివృద్ధి పనుల నిర్వహణ కోసం అవసరమైన నిధులను పన్నుల ద్వారా మాత్రమే సమీకరించగలమని, ప్రజలందరూ తమకు సంబంధించిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములుగా సహకరించాలని కమిషనర్ వైఓ నందన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు నగర పాలక సంస్థ సుమారుగా 84కోట్ల రూపాయలను పన్నుల రూపంలో వసూలు చేశామని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు సుమారుగా 90కోట్ల రూపాయలను వసూలు చేశామని ప్రకటించారు. ఆస్తి పన్ను ద్వారా 70కోట్ల రూపాయలు, ఖాళీ స్థలం పన్నులు 7కోట్లు, తాగు నీటి కుళాయి పన్నులు 10కోట్లు, ట్రేడ్ లైసెన్స్ సుమారుగా ఒక కోటి రూపాయలు వసూలు చేశామని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ నిధులతో నగరవ్యాప్తంగా సుమారుగా 200 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు. కార్పొరేషన్ జనరల్ ఫండ్స్‌లో సుమారుగా 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభం కాగా మరో 50కోట్ల రూపాయల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థకు సుమారుగా 300 కోట్ల రూపాయలు మొండి బకాయిలు ఉన్నాయని, మొండి బకాయిల సమస్య అభివృద్ధి పనులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతోందని కమిషనర్ ప్రకటించారు. అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థ నిర్వహణకు ఏడాదికి సుమారుగా 150 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని తెలిపారు. వివిధ రకాల ప్రజా ప్రయోజన కార్యక్రమాలు, నగరాభివృద్ధి పనులను నిరంతరం నిర్వహించేందుకు ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. నెల్లూరు నగర పౌరులుగా బాధ్యతగా వ్యవహరించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తమకు సంబంధించిన పన్నులను నిర్దేశించిన కాలంలోపు చెల్లించి సహకరించాలని కమిషనర్ కోరారు. మొండి బకాయిలు ఉన్న వారిపై జిల్లా జడ్జి నేతృత్వంలో నేషనల్ లోక్ అదాలత్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కూడా ప్రయోగించి బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. కావున అందరు ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ పరిధిలోని పౌరులందరూ సమస్య తీవ్రతను అర్థం చేసుకొని నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని, పన్నుల బకాయిదారులకు అవగాహన కల్పించి సకాలంలో పన్నులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ బస్టాండ్ పైపులైను లీకేజీ కథ సుఖాంతం

సూర్య ఎఫెక్ట్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో బస్సులు బయటకు పోవు మార్గము మున్సిపాలిటీకి సంబంధించిన మెయిన్ నీటి పైపులైను మరమ్మత్తులకు గురైనది సాయంకాలం పూట ఆ పైపులైను మరమ్మత్తుల వల్ల నీరు లీకేజీ ఆర్టీసీ బస్టాండు లోపలికి ఒక ప్రవాహం లాగా ప్రవహించేది ఆ ప్రాంతమంతా ఒక చెరువును గుంటను తలపిస్తుంది. అయితే ఆర్టీసీ అధికారులు మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయంపై కొద్ది రోజులుగా స్పందించడం లేదు విషయం తెలుసుకున్న 'సూర్య' ప్రతినిధి ఈ లీకేజీపై ప్రజలు వ్యాపారస్తులు ప్రయాణికులు పడుతున్న అవస్థలపై కథనాలు ప్రచురించడం జరిగింది. దీనిపై ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి, ఈ విషయంపై వరుస కథనాల్లో ప్రచురులపై స్పందించి అధికారుల చొరవతో గురువారం కథ సుఖాంతమైంది. ప్రస్తుతం ఈ మార్గంలో ఈ పైపులైను మరమ్మత్తుల వల్ల ప్రయాణికులు, వ్యాపారస్తులు, బస్సులు రాకపోకలు నిరంతరాయంగా జరుగుతుండం విశేషం. పత్రికకు ప్రజల్లో విశేష స్పందన లభించినది. పత్రికలు ఉండేది సమాజంలో ఉండే చెడును వెలిగి తీసి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ప్రజలు, ప్రజా సంఘాలు 'సూర్య' పత్రికకు ప్రతినిధికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## పోలీసులకు.. ఉపాధ్యాయులు అభినందనలు



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** బాలయపల్లి మండలంలో ఉపాధయురాలుగా పనిచేస్తున్న కుమారి హరిత పై గురువారం ఆటో డ్రైవర్ దాడి చేసి నగలు దోచుకొన్న సంఘటనలో పోలీసులు చురుగ్గా వ్యవహారించి ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేసి శభాష్ అనిపించుకొన్నారని పోలీస్ శాఖకు జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాటకం తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ చెన్నయ్యలు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. పోలీసులు చూపిన చొరవ మహిళా ఉద్యోగుల్లో ధైర్యం పెంచిందన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక హరినాథపురం, బలరాం నగర్ నందుగల శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతీ సమేత శ్రీ బ్రహ్మేశ్వరాలయంలో ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చక స్వాములు, దాతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. దాతలు, స్థానిక కార్పొరేటర్ల సహకారంతో 2018లో ఈ ఆలయంలో ప్రతి రోజు నిత్య కైంకర్యాలతో పాటు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలను గత ఏడేళ్ళుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది సప్తమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నాడు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, అఖండ స్థాపన, అంకురార్పణ, వాస్తు హోమం తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. సాయంత్రం 7 గంటలకు స్వామి వారు సింహ వాహనంపై మాడవీధుల్లో పల్లకి సేవలో దర్శనమిచ్చారు. నలుమూలల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు. నిర్వాహకులు దాతలతో కలిసి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు.



## పురుషామృగ వాహనంపై శివపార్వతుల వైభవం






**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేట లోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం చప్పర ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవమునకు ఉభయకర్తలుగా డి.మోహన్, కస్తూరి, జితేంద్ర వర్మ, హైంద్రి వ్యవరించగా, రాత్రి జరిగిన పురుషామృగ వాహన సేవకు ఉభయకర్తలుగా కీ.శే కొట్రా వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వెంకట కృష్ణమూర్తి వ్యవహరించారు. మనిషి మేధస్సు (ముహం), మృగం యొక్క శక్తి (శరీరం) కలిసిన ఈ రూపం, మనిషి తనలోని పశు ప్రవృత్తిని అదుపులో ఉంచుకుని, దైవచింతన వైపు వెళ్లాలని సూచిస్తుంది. పురుషామృగం ఎంత వేగంగా పరుగెత్తగలదో, భక్తుడి మనస్సు కూడా అంతే వేగంగా భగవంతుని వైపు మళ్ళాలని ఈ సేవ అంతరార్థం. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు దేవస్తానం వారు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ వేడుకలు పాలక మండలి చైర్మన్, సభ్యులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

▶ టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 27 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనులలో భాగంగా 29వ డివిజన్ గాంధీనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గురువారం పరిశీలించారు. గత నెల 24వ తేదీన 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల చేత శంకుస్థాపనలు చేయించాం అని ఇచ్చిన మాట ప్రకారం 60 రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం అని గిరిధర్ రెడ్డి అన్నారు. 240 అభివృద్ధి పనులలో 121 అభివృద్ధి పనులు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి, క్యూరింగ్ దశలో ఉన్నాయని, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ లో కూటమి ప్రభుత్వం జెండా ఒక్కటే కూటమి నాయకులు అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుదామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ , కో క్లస్టర్ ఇంచార్జ్, డివిజన్ అధ్యక్షులు, టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయురాలిపై.. హత్యాయత్నాన్ని

# తీవ్రంగా ఖండిస్తున్నాం

▶ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా గూడూరులో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయురాలపై.. అత్యంత పాసవికంగా దుండగుడు కత్తితో దాడి చేయడం దుర్మార్గమని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బాధిత ఉపాధ్యాయురాలికి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని కోరారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు సమాజంలో భద్రత లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాజంలో మహిళలకు భద్రత కరువైందని, ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగనించి నిందితుడికి కఠిన శిక్షి పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన గురువారం డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.







# వైఎస్ షర్మిల

## పర్యటన దృశ్యాలిలా..

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మొదటగా రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. పేద ప్రజల జీవనోపాధి రాజ్యాంగబద్ధమైన పని చేసే హక్కును బిజెపి ప్రభుత్వం కాలరాసిందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వాపోయారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పనిని అడిగే హక్కు కోల్పోతారని, ఎస్సీ ఎస్టీలు బీసీలు మహిళలు స్వయం ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఉపాధి హక్కుల కోసం పోరాటం తప్పదని వైఎస్ షర్మిల అన్నారు.










